స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 355 | రంగారెడ్డి | సంపాదకులు : చెరుకు జగన్‌గౌడ్ | గురువారం-06 మార్చి-2025 | పేజీలు : 4 | వెల : 3/-

రిపోర్టర్స్ కావలెను
పత్రికా రంగంలో అనుభవం కలిగిన రిపోర్టర్లు జిల్లా, నియోజకవర్గ ఇన్చార్జిలుగా, మండల రిపోర్టర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువకులకు కావలెను.
ఫోన్ నెంబర్ : 966282126

# అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

- నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి
- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి5 : పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.



## ఐసీఏఆర్-సీఆర్ఐడీఏలో స్థిరమైన భూ నిర్వాహణ పద్ధతులపై శిక్షణ





భారతజ్యోతి,చాంద్రాయణగుట్ట: సంతోష్ నగర్ లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్-సీఆర్డీఏ)లో బుధవారం వాతావరణ స్థితిస్థాపకత కోసం పాక్షిక-శుష్క ఉష్ణమండలంలో స్థిరమైన భూ నిర్వాహణ పద్ధతులు అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే ప్రాంతీయ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఐసీఎస్ఆర్-అటవీ జీవ వైవిధ్య సంస్థ, ఐసీఏఆర్-పొడి భూముల వ్యవసాయ కేంద్రీయ సంస్థ (ఐసీఏఆర్-క్రీడా)తో కలిసి నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర స్థిరమైన భూ నిర్వాహణ (సీఓఈ-ఎస్ఎల్ఎం) డెహ్రాడూన్ డైరెక్టర్ వినయ్ కుమార్ పాల్గొన్నారు. భూమి పునరుద్ధరణ అనుబంధ ప్రాంతాలలో పాల్గొన్న ప్రాం తీయ అధికారులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎఫ్ఎస్ఇ -ఐఎల్బీ డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి, కేంద్రీయ మెట్ట వ్యవసాయపరిశోధనసంస్థ (ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ) ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె. బాల్,శాస్త్రవేత్తలు, విభాగాల అధిపతులు, అటవీ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



హయత్ నగర్ మార్చ్5 (భారతజ్యోతి) శ్రీ స్వామివారి వరసిద్ధి వినాయక బ్రహ్మో త్సవాల షష్టమ వార్షిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపావళి శ్రావణ్, గుత్తా లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్, అధ్యక్షులు వెంకటేశ్వర్రావు, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సత్యనారాయణమూర్తి, మురళీకృష్ణ సూర్య ప్రకాష్, మోహన్ రెడ్డి,ప్రసాద్ రావు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా

- నవోదయ పాఠశాలలు తెస్తే పట్టిచుకోరా
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

నిజామాబాద్,మార్చి5 : కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణకు మోడీ 7 జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆర్మెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనినారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి.



సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి



ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు చంద్రబాబు వినతి

హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ

న్యూఢిల్లీ,మార్చి5 ): ఎపిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఇతోధికంగా నిధులు అందించాలని కేంద్రానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవించారు. ఈ మేరకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో చర్చించారు. దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమావేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బ్జడెట్ ప్రతులను ఆమెకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బ్జడెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కోరారు. తరవాత మరోమంత్రి నితిన్ గడ్కరీతోనూ భేటీ అయ్యారు. వివిధ రోడ్లకు సంబంధించి సిఎం చర్చించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బిజెపి

కరీంనగర్,మార్చి5 : తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

# 1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్

## తమిళనాడు అఖిలపక్ష భేటీ తీర్మానం

చెన్నై,మార్చి5: 1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని, రాబోయే 30 ఏళ్లపాటు అదే అమల్లో ఉండాలనితమిళనాడు సిఎం స్టాలిన్ స్పష్టం చేశారు.తమిళనాడులో డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం కీలక తీర్మానాలను ఆమోదించింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేపట్టారు. అఖిలపక్ష సమావేశంలో ప్రస్తుత లోక్‌సభలో ఉన్న 543 సీట్లనే కొనసాగించాలని తీర్మానించారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ వల్ల నష్టపోకుండా ఉండాలని, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రక్రియపై గత కొంతకాలంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డాయి. అయితే, బీజేపీ ఈ డీలిమిటేషన్ వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని వాదిస్తోంది. అయితే, డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రధాని నరేంద్ర మోడీ లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని స్టాలిన్ కోరారు. గత 50 ఏళ్లుగా కుటుంబ నియంత్రణను పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఈ నిర్ణయం శిక్షగా మారకూడదని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ తీర్మానాన్ని ప్రధాని మోడీకి పంపడమే కాకుండా, ప్రజల్లో చైతన్యం కలిగించే చర్యలు చేపట్టనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ డీలిమిటేషన్ అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లకుండా కేంద్రంతో పోరాటానికి దక్షిణాది నాయకులు సమాయత్తమవుతున్నారు. మొత్తం మీద ఈ డీలిమిటేషన్ అంశం

స్వర్ణ భారత్ జ్యోతి
తెలుగు దినపత్రిక

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు

**పోలీస్ కమిషనర్**





భారత జ్యోతి-ఖమ్మం : వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమి షనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వా రికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరు గుతుందని అన్నారు. 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్విని యోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బ్రేకింగ్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై సైబర్ దాడి



నల్లగొండ-భారత జ్యోతిప్రతినిధి : సైబర్ నేరగాళ్ల దాడులు రోజులు దాడు లు శృతి మించిపోతున్నాయి. భూ ప్రపంచంపై సైబర్ దాడులు వారు వీరు అనే తేడా లేకుండా విశృంఖలంగా కొనసాగుతూనే ఉ న్నాయి. సైబర్ నేరగాళ్లపై ప్రభు త్వాలు ఎప్ప టికప్పుడు అలర్ట్ చేస్తూ ప్రమాదాల ను అనేక మార్గాలలో ప్రచారం చే స్తున్నప్పటికీ ఏదో మా ర్గంలో సైబర్ నేరగాళ్లు తమ దా డులు మరింత ముమ్మరం చేస్తున్నా రు. తాజాగా సైబర్ దాడికి సంబ ంధించిన వీడి యో ఒకటి సాక్షాత్తు నల్లగొండ జి ల్లా నకిరేకల్ శాసనసభ్యుడు వీరేశానికి న్యూడ్ కాల్స్ తో సైబర్ నేర గాళ్లు ఎటాక్ చేసిన సంఘటన జరి గింది.నకిరేకల్ ఎమ్మెల్యే వే ముల వీరేశం సోష ల్ మీడియా అ కౌంట్లో నుండి ఫోటోలను సేకరించి త ద్వారా స్క్రీన్ రికార్డు పర్సనల్ నెంబర్ వాట్సాప్ కి పంపి బెదిరిం చారు సైబర్ మోస గాళ్లు.వీడియోకాల్ సైబర్ మోసగాళ్లు చేస్తున్నార ని వెంటనే పసిగట్టిన ఎమ్మెల్యే వీరేశం అప్పటికప్పుడే అలర్ట్ అ య్యారు. వాట్సాప్ చాటింగ్ ద్వా రా ఎమ్మెల్యే కి బెదిరింపు మెసేజ్ లు పంపిన సైబర్ నేరగాళ్లు వీడి యోలు ఫోటోలు సోషల్ మీడియా లో అప్లోడ్ చేయాలా లేదంటే డబ్బులు పంపిస్తావా అంటూ బ్లాక్ మెయిలింగ్ చేయడంతో అప్ర మత్తమైనఎమ్మెల్యేవెనువెంటనేపోలీసులను ఆశ్రయించారు. పోలీసుల సల హాతో ఎమ్మెల్యే వేము ల వీరేశం సైబర్ నేరగాళ్ల నెంబర్ బ్లాక్ చేశారు.

## విధులకు హాజరుకాని ఈసీజీ టెక్నీషియన్

### టెక్నీషియన్లుగా మారిపోయిన స్టాఫ్ నర్సులు

### సరైన రిపోర్టులు అందక గుండె రోగుల ఇక్కట్లు



నల్లగొండ-భారత జ్యోతి ప్రతినిధి : నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్ప త్రిలో వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాక పోతుండడంతో కీలకమైన విభాగాలలో ఒకరి బదులు మరొకరు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో రోగులు అనేక ఇక్కట్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.బుధవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గుండె రోగులకు ఈసీజీ తీసే విభాగంలో టెక్నీషియన్ విధులకు హాజరు కాకపోవడంతో ఈసీజీ టెస్ట్ ల కోసం వచ్చిన రోగులకు స్టాఫ్ నర్స్ లే ఈసీజీలు తీయడం కనిపించింది. అత్యంత కీలకమైన ఈ విభాగంలో ముగ్గురు టెక్నీషియన్లు విధులు నిర్వహిస్తు ండగా ఇందులో ఒకరిద్దరు ఉద్యోగులు కేవలం సంతకాలు పెట్టి విధులకు ఎగనామం పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళ వారం ఈసీజీ తీసుకునేందుకు పలువురు రోగులు రాగా ఈసీజీ గదిలో టెక్నీషియన్ విధులలో లేకపోవడంతో స్టాఫ్ నర్స్ లే రోగులకు ఈసీజీలు తీయడం కనిపించింది. సక్రమంగా విధులకు హాజరు కాకుండా వేతనాలు పొందుతున్న ఈసీజీ టెక్నీషియన్స్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు కోరుతున్నారు. ఐతే ఇక్కడ పలువురు పురుషులకు కూడా స్టాఫ్ నర్స్ లే ఈసీజీ తీయడం విశేషం.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ
- సైబర్ జాక్రుత్క దివాస్ సందర్భంగా నల్గొండ మెడికల్ కాలేజీలో అవగాహన





నల్లగొండ-భారత జ్యోతి ప్రతినిధి : సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, డి.ఎస్.పి కే శివరాం రెడ్డి సూచన మేరకు వన్ టౌన్ పరిధిలోని నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో సైబర్ జాకృత్క దివాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం లో పాల్గొని మాట్లా డారు.సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు.

నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని తెలిపారు. అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని అన్నారు. విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరి ంచి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు , సైబర్ క్రైమ్ సిబ్బంది రియాజ్, మోక్షిత్, ఫారుక్, మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు విఫలం

- బిజెపి పై పొలిటికల్ ఫైట్ జరగాలి
- ప్రభుత్వ వైఫల్యమే ఎస్ ఎల్ బి సి ప్రమాదానికి కారణం
- విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి: రాష్ట్రానికి ప్రమాదకరంగా మారబోతున్న బిజెపి విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు విఫలం చెందాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాయ మాటలతో, మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలుపొందాలని బిజెపికి చూస్తుందని అందులో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. బిజెపికి తామే ప్రధాన శత్రువు అని, తమ పార్టీ మాత్రమే అడ్డుకుంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్రంలో బిజెపి అడ్డుకోలేకపోతుందని విమర్శించారు. కేవలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించడమే తప్ప బిజెపి విధానాలను ఎండగట్టడం లేదని ధ్వజమెత్తారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు బిజెపికి బిఆర్ఎస్ సహకరిస్తుందని కాంగ్రెస్ చెప్పడం, కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని బిఆర్ఎస్ చెప్పడం తో ఒకరికొకరు విమర్శ చేసుకుంటున్నారే తప్పా బిజెపిని సైదాంతిక, రాజకీయపరంగా విమర్శించడం లేదని ఎద్దవ చేశారు. ఇదే విధంగా కొనసాగితే తెలంగాణకు బిజెపి ప్రమాదం పొంచి ఉంటుందని ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపిని అడ్డుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. భవిష్యత్తులో బిజెపి పై పొలిటికల్ ఫైట్ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రమాదంపై తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలోకి తీసుకెళ్తామన్నారు. రాజస్థాన్ లో ఓ చిన్న కేసు విషయంలో పోలీసులు అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఆరు నెలల చిన్నారి చావుకు కారణం అయ్యారని, ముస్లిం వ్యతిరేకంగా పాలన చేయడమే ఆ పార్టీ లక్ష్యమన్నారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు లక్షణాలు కలిగి ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు కేవలం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పైనే ఏదో గొప్పలు చేసినట్టు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. 50% రిజర్వేషన్ దాటవద్దని సుప్రీంకోర్టు చెప్తున్నా ఆ విషయం దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో బీసీ కులగణన ఆమోదం పొందదనే దృష్టితోనే బీసీ కులగణన చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వ నాటకం మని విమర్శించారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు.ప్రభుత్వ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నామన్నారు.సొరంగ మార్గం తొవ్వేటప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని విమర్శించారు. చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు.బీఆరెస్ ప్రభుత్వ హయంలో సొరంగ పనులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కూడా ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ప్రధాన పార్టీలు పరస్పర విమర్శలు మాని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం ఖమ్మం, నల్గొండ జిల్లా కార్యదర్శులు నూనె నాగేశ్వర్ రావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధా కర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హషం.,వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, ఎండి సలీం, నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, కోడి రెక్క మల్లయ్య, అరుణ, పల్లా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరపాలి

- కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి
- మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి
- బీసీ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ.




నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి

ఎస్ ఎల్ బి సి టెన్నె ల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లినల్గొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. తరం కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న ఉదయం ప్రమాదం జరిగితే 11 రోజులు గడిచిన గల్లంతైన కార్మికుల ఆచూకీ తెలవకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం ముందుచూపు లేకపోవడం జియాల జికల్ అధికారుల వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు ఇం జనీర్లు 6 మంది కార్మికులు గల్లంత య్యారని అన్నారు.మరణించిన కార్మికుల కుటుంబాల అక్రందన హృదయ విదా రకంగా ఉందని ఆ కార్మికుల కుటుం బాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపా యల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 1979 వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ చట్టాలను పకడ్బం దీగా అమలు చేయకపోవడం కనీస భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగి కార్మికుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, జిల్లా ఉపాధ్య క్షులు అద్దంకి నరసింహా, పోలే సత్యనారా యణ, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సైదాచారి, నాయకులు అవుట రవీందర్, కత్తుల శంకర్, బి వెంకన్న, వెంకట్రావు కాశమ్మ, ఎస్ వెంకటయ్య లింగస్వామి, ఏ నరసింహ చారి, గిరి , తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ నుంచి గోదావరి జలాలు

- వైరా రిజర్వాయర్‌కు గంగా హారతి ఇచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్





భారత జ్యోతి ఖమ్మం 05 మార్చ్....

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సరిహద్దు నందు గల సీతారామ ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుండి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి నీటిని విడుదల చేసి గంగా హారతితో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రారంభించారు..ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తున్నామన్నారు. సాగర్ జలాలతో పాటు గోదావరి జలాలతో రైతులు రెండు పంటలు సాగు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ నిండక గతంలో సాగు నీటికి రైతులు ఇబ్బందులు పడేవారని ఇప్పుడు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన చెప్పారు.ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం అని ఆయన అన్నారు. గోదావరి జలాల ను ఇంత త్వరగా వైరా రిజర్వాయర్ కు తీసుకొచ్చినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

# తాళం వేసిన ఇల్లే టార్గెట్..





- దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్..
- 57.5 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.

భారత జ్యోతి,శేరిలింగంపల్లి:ఎవరు లేనిదీ చూసి పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను మియాపూర్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు డిఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కాశీబుగ్గ వివేకానంద కాలనీకి చెందిన నాగేలి హేమంత్ సాయి (23) జల్సాలకలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడడం ప్రారంభించాడు. పట్టపగలు తాళం వేసిన ఇల్లలు రెక్కీ చేసి దొంగతనాలకు పాల్పడుతుండేవాడు ఈ క్రమంలో మియాపూర్ మాధవ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న నాన్సీ 46 ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు గత నెల 20వ తేదీన రోజు మాదిరిగానే ఉదయం పాఠశాలకు వెళ్ళగా భర్త పనిపై ఊరికి వెళ్ళాడు కుమారుడు ఉద్యోగ నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లిపోయాడు. ఇంటికి అదే రోజు మధ్యాహ్న సమయంలో పార్సల్ రావడంతో భర్త ఆదినారాయణ నాన్సీ కి కాల్ చేసి తెలిపాడు ఫాన్సీ అదే భవనంలో అద్దెకు ఉంటున్న వారికి కాల్ చేసి పార్సెల్ తీసుకోవాలని సూచించింది ఇంటికి వెళ్లి చూడగా తలుపులు తాళం పగలగొట్టి ఉందని అద్దెకు ఉన్న వ్యక్తులు యజమాని నాన్సీకి తెలిపారు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దొంగలు పడి ఉంటారని గమనించి పరిశీలించగా ఇంట్లో ఉన్న బంగారం ఆభరణాలు నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు దీంతో నాన్సీ మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. సిసిఎస్ పోలీసుల సహకారంతో నిందితుడైన నాగెల్లి హేమంత్ సాయిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించాడు దీంతో హేమంత్ సాయిని అరెస్టు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు అతని వద్ద నుండి 57.5 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదినం చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఒకసారి జైలుకు వెళ్లి వచ్చాక కూడా తన ప్రవర్తన మార్చుకోకుండా మరల దొంగతలకు పాల్పడుతున్నాడని తెలిపారు

# క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి







- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు
- కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భారత జ్యోతి ఖమ్మం, మార్చి -05:క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్సుపరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేం ద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్ల వచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్లగొండ భారత జ్యోతి ప్రతినిధి రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను సందర్శించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా, కనగల్ పి హెచ్ సి లో తెలంగాలోనే మొట్టమొదటిసారిగా కంటి వ్యాధులకు సంబంధించిన గ్లూకోమో సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రోగం రాకముందే పరీక్షల ద్వారా గుర్తించినట్లయితే ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండొచ్చని అన్నారు. ముందుగా తన నియోజకవర్గంలో ఇలాంటి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని, అనంతరం జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గ్లూకోమో కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల లో భాగంగా గడచిన 15 నెలల్లోనే 1600 కోట్ల రూపాయల ఎల్ ఓసీలను అందించడం జరిగిందన్నారు. ఎవరైనా పేద ప్రజలు వైద్యం కోసం వస్తే 24 గంటలు ఎల్ఓసిని అందజేస్తున్నామని, అయితే ప్రైవేటు ఆసుపత్రులకు ఎల్ఓసి ఇచ్చేబదులుగా ఇక పై ప్రభుత్వ ఆసుపత్రులలోనే అన్ని రకాల సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు గాను హైదరాబాదులో 4 టిమ్స్ హాస్పిటళ్లను ఆర్ అండ్ బి ద్వారా నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. వరంగల్ లో 24 కోట్ల రూపాయలతో ఎంజీఎం లో సూపర్ స్పెషాలిటీగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇకపై ప్రైవేటు ఆసుపత్రికి బదులుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎల్ ఓ సి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో నూతన భవన నిర్మాణానికి 2600 కోట్లతో గోషా మహల్ స్టేడియంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, పాత భవనం అలాగే కొనసాగుతుందని వెల్లడించారు.కనగల్ లో ఏర్పాటు చేసిన గ్లూకోమా సెంటర్ పై జిల్లాలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలని, వచ్చేవారం దేవరకొండ నియోజకవర్గం లో గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ఈనెలాఖరుకు ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అంతేకాక నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న 59 మంది డాక్టర్లను వెనక్కి పిలిపిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క పేదవాడు ప్రైవేట్ ఆస్పత్రికి వేళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రి ద్వారానే పూర్తి వైద్య సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేనివిధంగా పైలెట్ పద్ధతిన కనగల్ ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రానున్న వారంలో 300 రేటినల్ ఇమేజెస్ సేకరించి వారి దృష్టికి సంబంధించిన వ్యాధులపై గ్లూకోమా మిషన్ ద్వారా పరీక్షించనున్నామని, కనగల్ తో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ గ్లూకోమా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మోడల్ పీహెచ్ సిని తీర్చిదిద్దనున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

# జిహెచ్ఎంసి మేయర్ ను కలిసిన బానోతు సుజాత నాయక్



హస్తినాపురం మార్చ్ 5 ( భారత జ్యోతి ) నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని హస్తినాపురం కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ కోరారు. బుధవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మిని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్పొరేటర్ తో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రోడ్ల నిర్మాణాలకు ఇతర పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. హస్తినాపురం అభివృద్ధి తన లక్ష్యమని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందించి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని తెలిపినట్లు కార్పొరేటర్ అన్నారు.

# అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి కావాలని సస్పెండ్ చేశారని అటెండర్ డి.మాధవి ఆత్మహత్యయత్నం

భారత జ్యోతి ఖమ్మం 05 మార్చ్ ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న డి.మాధవి (పి.హెచ్.వర్కర్ ) అటెండర్ గా నగర పాలక సంస్థ నందు 20 సం□లు గా పలు విభాగలయందు అటెండర్గా పని చేస్తున్నది ఆమెను శానిటరీ సూపర్ వైజర్ కి రిపోర్టు చేయమని ఆదేశించినరు కానీ ఆమె కొన్ని అనారోగ్య సమస్యల వల్ల మేయర్ , కమిషనర్ దగ్గరికి వెళ్లి నన్ను అటెండర్ గానే ఉంచమని అడిగినది కమిషనర్ , మేయర్ ఓకే చెప్పగా శానిటరీ డిపార్ట్మెంట్లో రిపోర్ట్ చేయనందున సోకస్ నోటీసు ఇచ్చారని , సోకస్ నోటీసు కి రిప్లయ ఇచ్చానా ఇవ్వ లేదు కావాలి అని అసిస్టెంట్ కమిషనర్ , కమిషనర్ కలిసి సస్పెండ్ చేశారని బుధవారం సుమారు పదిన్నర గంటల సమయంలో కార్యాలయంలో మత్తు మాత్రలు 30 వరకు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . కార్యాలయంలో సహాయ కమిషనర్ మరియు కమిషనర్ వేధింపులు భరించలేక ఈ ఆత్మహత్యలకు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నది . మున్సిపల్ ఆఫీస్ లో ఉన్నవారు 108 కి ఫోన్ చెయ్యగా వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపారు . ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతుంది.



# నర్సరీలో మొక్కల పెంపకం చేయాలి





- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- బోనకల్ మండలం గార్లపాడు లో పర్యటించిన అదనపు కలెక్టర్

భారత జ్యోతి ఖమ్మం, మార్చి-5 స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ బుధవారం బోనకల్ మండలం గార్లపాడులో పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ విషయమై లబ్దిదారులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి డిమాండ్ కు అనుగుణంగా మొక్కలను పెంపకం ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మొక్కలు ఎండిపోకుండా సరైన పాళ్లలో నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు.

స్వర్ణ భారత్ జ్యోతి
తెలుగు దినపత్రిక

# అకీరానందన్ మొదటి సినిమాకు ఆ హీరోయిన్ అయితే బాగుంటుంది




## డిమాండ్ చేస్తున్న ఫ్యాన్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చాక సినిమాలపై ఫోకస్ తక్కువగా పెడుతున్నాడు. దీంతో పవన్ తనయుడు అకీరాని హీరోగా చూడాలని అభిమానులు అనుకుంటున్నారు. అకీరా నందన్ తొలిసినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందని కొన్నాళ్లుగా జోరుగా డిస్కషన్ జరుగుతుంది. అయితే పవన్ తన వారసుడు అకీరా నందన్ ను అతి త్వరలో లాంచ్ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది. అకీరా నందన్‌ను ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ లాంచ్ చేయనున్నట్టు సమాచారం. సూపర్ స్టార్ మహేశ్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్‌లను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసింది అశ్వినీ దత్ కాగా, ఇప్పుడు అకీరా నందన్ బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారని తెలుస్తోంది. అయితే అకీరా నందన్ హీరో అయితే ఆయన సరసన నటించే కథానాయిక ఎవరు అయితే బాగుంటుందనే చర్చ కూడా మొదలైంది.. అఖీరానందన్ ఎప్పుడు ఇండస్ట్రీలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చిన సరే హీరోయిన్ మాత్రం మహేష్ బాబు కూతురు సీతార అయి ఉండాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి పవన్ కళ్యాణ్, మహేష్ బాబు మధ్య మంచి స్నేహ బంధం ఉంది. ఈ క్రమంలో అకీరా సరసన సితారని హీరోయిన్‌గా పరిచయం చేయడానికి మహేష్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోవచ్చు. మరోవైపు సితార కూడా సినీ ఇండస్ట్రీలో తన సత్తా చూపించాలని ఎంతగానో అనుకుంటుంది. మరి అకీరా-సితార జంటగా ఎవరైన సినిమా తీస్తే మాత్రం అది బ్లాక్ బస్టర్ కావడం ఖాయం. ఇది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. కాగా,అకీరా నందన్ మొదటి సినిమాకు తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ దర్శకత్వం వహించనున్నాడని గత కొద్ది రోజులుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్‌తో 'పంజా' సినిమాను తెరకెక్కించిన విష్ణువర్ధన్, ఇప్పుడు అకీరా నందన్‌ను లాంచ్ చేయడంకి సంబంధించి కూడా పూర్తి క్లారిటీ రావలసి ఉంది.



# పైరసీ కోసం ఉద్యమం చేపట్టాలి : దిల్‌రాజ్



తెలుగు సినిమాలు విడుదల రోజే పైరసీ అవుతున్న సందర్భం గా వాటిని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని ప్రముఖ తెలు గు సినిమా నిర్మాత దిల్ రాజు అన్నారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. విక్టరీ వెంకటేశ్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రకాశ్ రాజ్ జయసుధ తదితరులు ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం 2013న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా వచ్చి 12 ఏండ్లు అవుతున్న సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్. మార్చి 07న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తుండగా.. ఈ సందర్భంగా దిల్ రాజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వచ్చి 12 ఏండ్లు అవుతున్న ఈ సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు. రీరిలీజ్ ఓపెనింగ్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లో పది థియేటర్లు హౌస్‌ఫుల్స్ అయిపోయాయి. ఆంధ్రాలో కూడా మంచి ఓపెనింగ్స్ వస్తాయి. ఈ వసూళ్లు చూస్తుంటే మాలో కొత్త ఎనర్జీ వస్తుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంలో యాడ్ చేయ డానికి ఎక్స్ ట్రా ఫుటేజ్ చాలా ఉంది. కానీ అలాంటి ప్రయోగాలు ఏమీ చేయ ట్లేదు. ఇంతకు ముందు ఉన్న సినిమాను అలాగే విడుదల చేస్తున్నాం. మంచి చిత్రాలు ఎన్నిసార్లు రిలీజ్ చేసినా చూసేందుకు ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నారంటూ దిల్ రాజ్ తెలిపాడు. ఈ క్రమంలోనే తెలుగు సినిమాను భూతంలా పీడిస్తున్న పైరసీకి సంబంధించి స్పందించారు దిల్ రాజు. పైరసీని అరికట్టేందుకు ఒక ఉద్యమం రావాలని దిల్ రాజు అన్నారు. పైరసీని అరికట్టేందుకు మనం అందరం కలిసి ఒక ఉద్యమం లాంటిది తీసుకురావాలి. చాలామంది నిర్మాతలు తమ సినిమా విడుదల సమయంలో మాత్రమే ఈ సమస్య గురించి మా ట్లాడతారు, కానీ ఆ తర్వాత అందరూ దాన్ని మర్చిపోతారు. అందుకే ఈ సమస్య ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడే ఉంటోంది అంటూ చెప్పుకోచ్చాడు దిల్ రాజు. పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని, కొత్త సినిమాలు విడుదలైన కొద్ది గంటల్లోనే అక్రమ వెబ్‌సైట్‌లలో అందుబాటులోకి వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం విజయవంతం కావాలంటే, నిర్మాతలతో పాటు దర్శకులు, నటులు, డిస్ట్రిబ్యూటర్లు మరియు ప్రేక్షకులు కూడా సహకరించాలని దిల్ రాజు అభిప్రాయపడ్డారు.

# పార్లమెంట్‌కు రామ్‌చరణ్

## ఎందుకో తెలుసా..?



ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత 'గేమ్ ఛేంజర్' అంటూ వచ్చాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అవుతుందనుకుంటే బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాడు. ఆయన కథానాయకుడిగా రాబోతున్న తాజా ప్రాజెక్ట్ 16. పాన్‌ఇండియా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాకి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఉత్తరాంధ్రా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళ్లబోతున్నాడు. ఈ సినిమాలోని కథలో భాగంగా.. ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు మేకర్స్. ఇందులో భాగంగానే రామ్‌చరణ్ పార్లమెంట్‌లో జరిగే షూటింగ్‌లో పాల్గొననున్నాడు. ఈ షూటింగ్ కోసం చిత్రబృందం ఇప్పటికే అవసరమైన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొగా.. అధికారుల నుంచి అనుమతుల కోసం ఎదురుచూస్తుంది. ఇక అనుమతి వచ్చిన అనంతరం పార్లమెంట్‌లో షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. అదే సమయంలో.. ఢిల్లీలోని జమా మసీద్ వద్ద కూడా కొన్ని సన్నివేశాలను చిత్రీకరించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు, కానీ రంజాన్ మాసం కారణంగా ఆ షెడ్యూల్ మార్చి చివరి వరకు వాయిదా పడే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయంపై ఉత్తరాంధ్ర ప్రాంతంలోని గ్రామీణ నేపథ్యంలో సాగే కథకి పార్లమెంట్‌కి లింక్ ఏంటి అని నెటిజన్లతో పాటు మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# నాగార్జున్‌తో ఊరమాస్ సాంగ్ చేసిన పూజా హెగ్డే

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్..జన నాయగన్, సూర్య..రెట్రో.. చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.



# కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్

ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు. ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్‌ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తే చాలని అన్నారు. ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్ ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. 'రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే నయనతార 'ముక్కుత్తి అమ్మన్ -2, రక్కాయి, మన్నన్గట్టి సిన్స్ 1960, టెస్ట్' తదితర ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది.



# అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వీటిపై ఓ లుక్ వెయ్యండి. 4 ఫిబ్రవరి 1994న కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ మలయాళీ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రెబ మోనికా జాన్. ఈ ముద్దుగుమ్మ తండ్రి పేరు జాన్, ఈమె తల్లి పేరు మినీ జాన్. ఈ బ్యూటీ కుటుంబం క్రైస్తవ మతానికి చెందినవారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో సేక్రేడ్ హార్ట్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల విద్యను పూర్తి చేసింది ఈ భామ. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినెమా ఓ



స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికి విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.

Published & Owner, Editor: Ch Jangaiah, Printing at Swarna Bharatha Jyothi Printers, # Plot No.17, Information Colony, Phase-2,Hayathnagar, Ranga Reddy District, Telangana. RNI No. APTEL/2007/20124, Cell: 9666282126,26, Email: swarnabharathajyothi2024@ gmail.com, Website: www.swarnabharathajyothi.com